# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
10 ఏప్రిల్ 2026


# అక్రమ ఇసుక రవాణాపై గ్రామస్తుల కన్నెర్ర

### అలంకారప్రాయంగా చెక్ పోస్టులు

పట్టించుకోని అధికారులు జోరుగా ఇసుక రవాణా

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని జేసి కి ఫిర్యాదు





**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం)**

జమ్మికుంట మండలంలోని మానేరు వాగు పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉదాసీన వైఖరి ప్రదర్శించడం పట్ల స్థానికంగా ఉన్న గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరివాహక ప్రాంతంలో ఉన్న మానేరు వాగు నుండి వందలాది ట్రాక్టర్ల ద్వారా ప్రతిరోజు విలాసాగర్ కొండపాక గ్రామాలకు చెందిన ఇసుక రవాణా దారులు రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్న పట్టించుకునే అధికారులు లేకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా కొనసాగుతుందని మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా ఇసుక వ్యాపారం కొనసాగిస్తుందని అక్రమ ఇసుక రవాణా చేయకుండా కోరపల్లి గ్రామ శివారు తో పాటు నాగంపేట గ్రామాలలో చెక్పోస్టులను ఏర్పాటు చేసినప్పటికీ చెక్పోస్టులలో విధులు నిర్వహించే కొంతమంది పోలీసులు ఇసుక రవాణా దారుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఉన్న గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెక్పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ రాత్రివేళ తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఇసుక రవాణా దారులు చెక్పోస్టులు ఏర్పాటు చేయడంతో కోరపల్లి గ్రామ శివారులో గల నాగులకుంట ద్వారా వెంకటేశ్వర పల్లి మీదుగా ఇసుక రవాణా చేస్తూ ఉండడం వలన కట్ట పూర్తిగా ధ్వంసం అయిపోయిందని రానున్న వర్షాకాలంలో నీరు ఎక్కువగా వచ్చినట్లయితే గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీరు వస్తుందని వెంకటేశ్వర పల్లి గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ దందా పై ఇప్పటికే ఐదు కానిస్టేబుల్ లను అక్రమ ఇసుక రవాణా దారులకు సహకరిస్తున్నారనే ఉద్దేశంతో కరీంనగర్ సిపి గౌస్ ఆలం వారికి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. అయినప్పటికీ ఇసుక రవాణా దారులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మరో అడుగు ముందుకేసి ఇందిరమ్మ ఇండ్ల టోకెన్లను సైతం డూప్లికేట్ గా ముద్రించి వాటిని సైతం వారి అవసరాలకు వినియోగించుకుంటున్నారని వారు తెలిపారు. వెంకటేశ్వర పల్లి గ్రామస్తులందరూ తమ గ్రామం గుండా ఇసుక రవాణా కొనసాగడం వల్ల తమ రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాత్రివేళల ఇసుక రవాణా జరగకుండా బ్లూ కోర్టు టీమును ఏర్పాటు చేసామని అదేవిధంగా చెక్పోస్ట్ ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. బుధవారం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ తో సహా గ్రామస్తులు జిల్లా జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ వ్యాపారం...**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి ఇండ్ల నిర్మాణానికి ఇసుకను అతి తక్కువ ధరకు అందించాలనే సంకల్పంతో సంబంధిత శాఖ అధికారుల నుండి ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు టోకెన్ తీసుకొని ఇసుకను పొందాల్సి ఉంది. కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వ్యక్తికి కొంతమంది టోకెన్ తీసుకొని వాటిని వేరే వ్యక్తులకు అధిక ధరలకు విక్రయిస్తూ తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నట్లు చర్చ జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనలను తూట్లు పొడుస్తూ ఇందిరమ్మ ఇండ్ల సాకుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అడ్డగోలు దొరకు ఇసుకను విక్రయిస్తున్నారని సామాన్యుడు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఉందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్లాస్టిక్ వద్దు.. బట్ట సంచి ముద్దు..

### ప్లాస్టిక్ నిషేధం పై వ్యాపారులకు అవగాహన....

ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి సహకరించండి .. హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని






**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం)**

ప్రభుత్వం నిషేధించిన 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను వినియోగించకూడదని అలాంటి కవర్లను వ్యాపారులు అమ్మడం కానీ కొనడం కాని చేయకూడదని వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యాపారులతో మాట్లాడుతూ, ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో జరిగే అనర్థాలను వ్యాపారస్తులకు వివరించారు. వినియోగదారులకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తూ బట్ట సంచులను వాడే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఇకపై పట్టణంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని ముఖ్యంగా ఫంక్షన్ హాల్ లో ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు వినియోగించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని ఫంక్షన్ హాల్స్ ల ముందు ప్లాస్టిక్ నిషేధమని బ్యానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈనెల 26వ తేదీ నుండి మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన అమ్మిన 5000 నుండి 25 వేల వరకు జరిమానా విధిస్తామని ఆమె హెచ్చరించారు. వ్యాపారులు ప్రజలు సహకరించాలని కోరారు. మన భావితరాలు బాగుండాలంటే ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముసాబు అహ్మద్ సయ్యద్ మేనేజర్ భూపాల్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వినయ్ సానిటరీ జవాన్లు సుధీర్ రాజు అనిల్ కుమార్ స్వామి రమేష్ తోపాటు భర్తగా వాణిజ్య వ్యాపారులు సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి హుండీ, టెండర్ల ఆదాయం



**ధర్మారం ఏప్రిల్ 9 (నినాదం)**

మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో కొలువై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు నేడు జరిగింది. ఆదాయం 45,449 రూపాయలు సమకూరినట్లు ఆలయ చైర్మన్ పోలు దాసరి సంతోష్ మరియు సర్పంచ్ కనకయ్య ఈవో కాంతి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈనెల 25 తేదీ నుండి మే 2 వరకు జరిగే లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బహిరంగ వేలం పాటను ఈరోజు నిర్వహించారు. లడ్డు ప్రసాదం పులిహోర అమ్ముకొనుటకు గాను 2 లక్షల 30 వేల రూపాయలు, కొబ్బరికాయలు మరియు కోరమీసాలు పట్టే నామాలు అమ్ముకొనుటగాను,1 లక్ష 11 వేల రూపాయలు, కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకొనుటకు 33 వేల రూపాయలు శీతల పానీయాలు విక్రయించడానికి మాత్రం ఈరోజు వేలంపాట వాయిదా పడినట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి, మరియు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతే కనకయ్య ఆలయ చైర్మన్ పోలు దాసరి సంతోష్ ఉపసర్పంచ్ మోతె కావ్య వెంకటేష్, ఈవో కాంంతరెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మరియు గ్రామ సెక్రెటరీ మారుతి వార్డు సభ్యులు ప్రజలు అర్చకులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల గ్రామంలో మద్యపానం నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం



చేవెళ్ళ ఏప్రిల్ 9 (నినాదం): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామం మద్యపానాన్ని నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్, సెక్రెటరీ అధ్యక్షతన బెల్ట్ షాపుల నిర్మూలనకు ఏక గ్రీవ తీర్మానం చేశారు, బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం లభించడం వల్లన ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదురవుతున్నాయని, చాలా మంది ప్రాణాలు సైతం కోల్పోయారని, చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు..నిబంధనలు ఊళ్ళంగించిన అమ్మిన వారిపై రు.లక్ష, జరిమానా, కొన్న వారిపై రూ.50వేల జరిమానా పట్టించిన వారికీ రూ.10,000 పరిదోషకం ఇస్తామన్నారు.ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి,సెక్రటరీ సునీత, పాలక వర్గం సభ్యులు, యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# నేడే ట్రైస్వీద హోమియోపతి ఆసుపత్రి ప్రారంభం

దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం హోమియోపతి

ప్రారంభించనున్న నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు..



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం)**

అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డాక్టర్స్ స్ట్రీట్ లో ట్రైస్వీద హోమియో క్లినిక్ ను నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్ కుమారుడు కూతురు పింగళి అన్వేష్ పింగళి అలేఖ్య హోమియోపతి డాక్టర్లు గా కరీంనగర్ జిల్లా పట్టణ ప్రజలకు సేవలు అందించనున్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం హోమియోపతితోనే సాధ్యమని భవిష్యత్ తరాలకు హోమియో వైద్యంతోని మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆసుపత్రి ప్రారంభించినట్లు హాస్పిటల్ యజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



## మల్లికార్జున ఖర్గే మాటలు సరైనవి కావు

మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 09 (నినాదం):-**

భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్లను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు.దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించిన సంస్థలపై నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తి, సేవా భావంతో ఎన్నో దశాబ్దాలుగా సమాజానికి సేవలందిస్తున్నదని, అలాంటి సంస్థను రాజకీయ లాభాల కోసం లక్ష్యంగా చేసుకోవడం తగదని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించే విధంగా, దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం నాయకులకు తగదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలను నివారించాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తోందని, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతోందని తెలిపారు. దేశ ప్రజలు నిజానిజాలను బాగా అర్థం చేసుకునే స్థితిలో ఉన్నారని, ఇలాంటి వ్యాఖ్యలను వారు ఖండిస్తారని అన్నారు. ఇకపై జాతీయ భావజాలాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే భాజపా తరపున తగిన రీతిలో ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అశోక్ చంద్రశేఖర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గణేశ్ పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ను రద్దు చేయాలి

గత పాలకుల నిర్లక్ష్యం హుజురాబాద్ ప్రజల పాలిట శాపం.. ప్రభుత్వ సలహాదారు కు వినతి పత్రం అందించిన సబ్బని



**జమ్మికుంట, ఏప్రిల్ 9 ( నినాదం )**

హుజురాబాద్ పట్టణ సమీపంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించిన సామాజిక వేత్త సబ్బని వెంకట్. ఈ సందర్భంగా వెంకట్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. డంపింగ్ యార్డ్ హుజురాబాద్ లో ఏర్పాటు చేయకుండా సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని వేం నరేందర్ రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు. చంపినోడే సంతాప సభ పెట్టినట్లు గత పాలకుల ఆధ్వర్యంలో అన్ని రకాల అనుమతులు ఇచ్చి నేడు ప్రజలను మోసం చేయడానికి వారికి మద్దతు తెలపడం హాస్యాస్పదంగా ఉందని వెంకట్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని హుజురాబాద్ సమీపంలో డంపింగ్ యార్డ్ ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పెట్టి జీవో జారీ చేశారని మండిపడ్డారు.. జీవో జారీ చేసిన విషయం తెలిసిన నాటి నుండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ డంపింగ్ యార్డ్ పై పోరాటం చేస్తున్నానని తెలిపారు.. అయితే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడే హుజురాబాద్ కి డంపింగ్ యార్డ్ ప్రతిపాదన చేస్తున్నప్పుడు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ఇప్పుడు డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు పోరాటం చేస్తానని తన ప్రాణాలు అర్పిస్తానని ప్రజలను మభ్యపెట్టే విధంగా నిరాహార దీక్ష చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా హుజురాబాద్ ప్రాంతానికి న్యాయం జరగడానికి అందరూ అఖిలపక్షం గా పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని పర్యావరణ కలుషిత రహితంగా ఏర్పాటు చేయుటకు కలిసి పని చేయాలని సూచించారు.

**అభివృద్ధికి ఆమడ దూరంలో హుజురాబాద్**

హుజురాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ఇక్కడి ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తున్న నాయకులకు డంపింగ్ యార్డ్ విషయం తెలియదా అని వెంకట అన్నారు. అప్పటి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తే ఇప్పటి ప్రభుత్వం టెండర్లను పిలుస్తుందని ఇంత జరుగుతున్న పాలకులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు.

**డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో జనజీవనం అస్తవ్యస్తం**

హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల పచ్చని పంట పొలాలకు తీవ్ర నష్టం జరుగుతుందని భూగర్భ జలాలు కలుషితమై త్రాగునీటికి సాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుందని ప్రజలు అనారోగ్య పాలవుతారని వెంకట్ అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలంటే జనజీవనానికి ఇబ్బంది లేని స్థలాన్ని ఎంచుకోవాలని కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై కేవలం హుజురాబాద్ కు అర కిలోమీటర్ దూరంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని పాలకులు ఆలోచించి ప్రజల ఆకాంక్షను గుర్తించి ఇక్కడి నుంచి డంపింగ్ యార్డ్ ను తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటినుంచి తాను డంపింగ్ యార్డ్ విషయాన్ని వ్యతిరేకిస్తున్నానని ఇప్పటికైనా ప్రజల్లో చైతన్యం రావడం సంతోషంగా ఉందని పార్టీలకు అతీతంగా హుజురాబాద్ను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.





## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కు పాదం... వాహనాలు సీజ్

**అశ్వాపురం, ఏప్రిల్ 9 (నినాదం):**

మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం అమ్మగారిపల్లి గోదావరి నది నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అధికారులు పట్టుకుని సీజ్ చేశారు.ఈ సందర్భంగా డ్రైవర్ కారం రవికుమార్, యజమాని కోడి విష్ణుపై పీడీపీపి చట్టం కింద కేసు నమోదు చేశారు. అలాగే అక్రమ ఇసుక తవ్వకాలకు ఉపయోగించిన జెసిబిని కూడా స్వాధీనం చేసుకుని, యజమాని రాసాల నరేష్‌పై కేసు నమోదు చేశారు.అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం, రవాణా చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తరలింపు కొనసాగితే వాహనాలను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అశ్వాపురం పోలీస్ శాఖ స్పష్టం చేశారు.

## ఫోక్సో కేసుపై ఏసిపి విచారణ

**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం)**




జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల నమోదైన ఫోక్సో కేసు పై పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టారు. ఓ మైనర్ విద్యార్థినిపై లైంగిక దాడి చేశారనే ఫిర్యాదు మేరకు పట్టణంలోని రెండు పాఠశాలల సిబ్బందితో సహా 13 మందిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసు పై ఎన్నో అంశాలు పోలీసులకు సవాలుగా మారడంతో హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తో పాటు డి సి పి ఓ పర్వీన్, సిడిపిఓ సుగుణ, ఏ సి డి పి ఓ ప్రవళిక, సఖి సభ్యులు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ స్కూళ్లలో విచారణ చేపట్టారు. ఆరోపణలున్న వారిని బాధితుల సమక్షంలో పాఠశాలలో వేరువేరుగా విచారణ చేసి ప్రతి అంశము గురించి ఆరా తీశారు. అధికారుల విచారణలో కొన్ని కొత్త విషయాలు బయటకు రాక బాధితులు చెప్పిన విషయాలతో పాటు నిందితులకు సంబంధించిన స్టేట్మెంట్లను వేరువేరుగా రికార్డ్ చేశారు. పూర్తి నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికీ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించింది. కాగా ఈ విషయంలో కొంతమంది పథకం ప్రకారమే ఈ కేసులో ఇరికించినట్లు తెలియగా మరికొంత లోతుగా పోలీసులు ప్రశ్నిస్తే అసలు నిందితులు బయటికి వస్తారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది.



## ప్రధానోపాధ్యాయుడి ఔదార్యం...!

విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ పాస్ట్

కట్టుకాచారాం ఉపాధ్యాయులకు ప్రశంసలు..

**పాలేరు ఏప్రిల్ 09( నినాదం)**

ప్రభుత్వ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్ పాస్ట్ ను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ ను రూపొందించారు. కానీ విద్యార్థుల పరిస్థితి ని అర్థం చేసుకుని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు.ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ పాస్ట్ పథకం ను ప్రవేశపెట్టారు. వేసవి సెలవులు కావటంతో ఒక్కపూట పాఠశాల నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో తల్లిదండ్రులు పనులకు తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలి తో బడికి వస్తున్న విషయం ను గ్రహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు సొంత ఖర్చులతో ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు. పాఠశాలలు ముగిసే వరకు ప్రతీ రోజు రోజుకో రకం బ్రేక్ఫాస్ట్ ను అందించనున్నట్లు తెలిపారు.తన సొంత ఖర్చులతో 40 మంది విద్యార్థులకు ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందించే ఏర్పాట్లు చేశారు. విషయం ను తెలుసుకున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కు చేరుకుని ఉపాధ్యాయులనుఅభినందించారు.ఇటీవల ఈసీఆర్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిజిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెచ్ఎం రామదాసు ను గ్రామస్తులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల ముఖాల్లో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, ఏప్రిల్ 9(నినాదం)**

అన్నదాతల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటను అమ్ముకునేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాల వద్దనే కొనుగోలు సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజకు సరైన మద్దతు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, తూకం నుంచి నగదు జమ వరకు ప్రతి ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టామని వెల్లడించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ అసలైన విజయమని పేర్కొన్నారు. రైతు సోదరులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు అభినందనలు


**అశ్వాపురం, ఏప్రిల్ 9 (నినాదం):**

అశ్వాపురం మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాష్‌ను స్థానిక రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వరరావు, కొండ్రు వంశీ, పాయం భద్రయ్య, స్వరూప, సోడి సత్యవతి, రజిత, భవాని, బండ్ల వినయ్ పాల్గొన్నారు.మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తహసీల్దార్‌తో కలిసి పనిచేస్తామని రేషన్ డీలర్లు తెలిపారు.

# నేత్రదాత కొమురయ్య చూపు సజీవం

నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు..





**జమ్మికుంట ఏప్రిల్ 9 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకుల గూడెం హనుమండ్ల పల్లె కు చెందిన నేత్రదాత పులవేణి కొమురయ్య చూపు సజీవంగా ఉందని సదాశాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నేత్రదాత కొమురయ్య సంస్మరణ సభను వారి నివాసంలో నిర్వహించిన కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు... ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులందరికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులవేణి కొమురయ్య గారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారని తెలిపారు. నేత్రదానంపై అపోహలు అవసరం లేదని మనం మరణించిన మన కళ్ళు దానం చేయడం వల్ల మరో ఇద్దరికి చూపులు ప్రసాదించి వారి జీవితాల్లో వెలుగులు అందించ వచ్చునని తెలిపారు. కొమురయ్య కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్ర దానాలకు సహకరించిన పట్టణానికి చెందిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించి, జ్ఞాపికను కుమారులు చంద్రయ్య, వెంకటేష్. కుమార్తెలు గండు దేవక్క, జిలుక పద్మ భార్య కేతమ్మ కుటుంబ సభ్యులకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుగర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్ ,వంగల రమేష్ యోగాసభ్యులందరూ పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
10 ఏప్రిల్ 2026


## ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి

### 13న భద్రాచలంలో అభ్యర్థన సదస్సు... టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు




**ఖమ్మం, ఏప్రిల్ 9( నినాదం):**
(న ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం వలన స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కనుక వాటిని తిరిగి జిల్లాలో కలపాలని టీ జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక టీజీవో సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రాచలం: దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం దాని పరి పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం మరియు పిచ్చికలపాడు) తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీఈ జేఏసీ (TGEJAC) కోరుతున్నదిని అన్నారు ఈ నేపథ్యంలో, ఈ నెల 13వ తేదీ, సోమవారం (ఏకాదశి) నాడు భద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి (R&B) బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులచే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు, ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని, ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని,

కేంద్ర ప్రభుత్వం మరియు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు యావత్తు ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు అందరూ ప్రజా ప్రతినిధులని ప్రజలని ప్రజా సంఘాలని ఉద్యమ సంఘాలని విద్యార్థి సంఘాలని జర్నలిస్టుల్ని ప్రొఫెషనల్స్ అందరిని కూడా మేము ఉద్యోగ సంఘాలుగా సమన్వయం చేయడానికి ఒక దండకి దారం ఎలా ఉంటుందో అలా పని చేసేవాళ్ళమే. మీరు ముందు ఉండి నడిపియాలి ఈ ఐదు పంచాయతీలు కూడా వస్తేనే సంపూర్ణమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి రాము రామాలయం డెవలప్ కావాలన్నా తెలంగాణ భవిష్యత్తు తూర్పు దిశగా పెరగాలన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల కీలకం. ఈ ఐదు గ్రామ పంచాయతీలు కూడా సరైన రహదారులు గాని విద్యా వైద్య సౌకర్యాలు గాని ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి వీటి పరిష్కారానికి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలన్నారు. ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజెఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## రెండు పడక గదుల ఇండ్లు
# అద్దెకిస్తే కేటాయింపు రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**గద్వాల బ్యూరో ఏప్రిల్ 9 (నినాదం)**
గద్వాల పట్టణ శివారులోని రెండు పడక గదుల ఇండ్ల సమీపంలో జిల్లా ఆసుపత్రి, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ భవనాలు నిర్మించడంతో ఈ ప్రాంతం మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందబోతోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం గద్వాల శివారులో రూ. 5.7 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇందిర మహిళా శక్తి భవనంతో పాటు పక్కనే కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే మెడికల్, నర్సింగ్ కళాశాలల భవనాలు, రెండు పడక గదుల ఇండ్ల సముదాయంను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణం నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ భవనం ప్రారంభించుకున్నాక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ సందర్భాల్లో శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులకై ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కావలసి ఉండడంతో రెవెన్యూ అధికారులు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టరేట్ సమీపంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాల భవనంలో కస్తూరిబా విద్యాలయ నిర్వహణకు పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సమీపంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రస్తుత భవనం ముందు రూ.140 కోట్ల అంచనా తో నిర్మించే మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. అలాగే రూ.12 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని,నర్సింగ్ కళాశాల అకాడమిక్, వసతి గృహ భవనాల నిర్మాణ పనులు మిగిలి ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం సమీపంలోని సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ భవనాన్ని సందర్శించి అక్కడి అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలలకు ఇక్కడి నుంచే మందులను, ఇతర మెడికల్ సామాగ్రిని సరఫరా చేస్తున్నందున తగు సూచనలు చేశారు. చివరగా రెండు పడక గదుల ఇండ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. డిప్పు విధానంలో రెండు పడక గదుల ఇండ్లను కేటాయించబడ్డ అర్హులైన లబ్ధిదారులే నివాసం ఉండాలని, అద్దెకు ఇవ్వడం, అమ్ముకోవడం వంటివి చేస్తే కేటాయింపు రద్దుచేసి ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద నీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులు నెల రోజుల్లోగా గృహప్రవేశాలు చేసుకోవాలని లేదంటే వారికి కేటాయించిన ఇండ్లను ఇతర అర్హులైన వారికి కేటాయింపు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మల్లారం వద్ద ఈతవనాల దగ్ధం

### వీధిపాలైన గీత కార్మికులు...



**ఆర్మూర్, ఏప్రిల్ 9( నినాదం):**
నిజామాబాద్ జిల్లా శివారులో గల మల్లారం గ్రామం వద్ద ఈతవనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ తవనాలు దగ్ధం కావడం తెలుసుకున్న స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు,గీతా కార్మికులు, గ్రామస్తులు ఫైర్ స్టేషన్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బుధవారం రోజున ఈ సంఘటన జరిగింది. మల్లారం గ్రామ శివారులో గీత కార్మికులకు చెందిన 300 ఈత చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, దీంతోతమ కుటుంబాల పోషణ భారమైందని, ఈత కార్మికుల కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని గీతా కార్మికులు వాపోయారు. ఈత వనాల దగ్ధంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోయాడి నరసింహులు అన్నారు. ఈత వలలు ప్రమాదవశాత్తు వ్యక్తం అయ్యాయా, నిజాయితీగా నిగ్గు తేల్చి గీత కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈత వనాల దానానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### దగ్ధమైన ఈతవనాల సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన కల్లు గీత కార్మిక సంఘం బృందం సభ్యులు




**ఆర్మూర్, ఏప్రిల్ 9-( నినాదం):**
నిజామాబాద్ జిల్లా మల్లారం గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన ఒకటో సొసైటీ కి సంబంధించిన వేలాది ఈతమానాలను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన విషయం విధితమే. కాగ గురువారం రోజున తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అల్లు గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పెద్ది వెంకట రాములు, జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు కొయ్యడి నరసింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సిదుకు శేఖర్ గౌడ్, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు బోనాల శివలింగం గౌడ్, శ్రీరాం గౌడ్, రామరాజు పలువురు గీత కార్మిక సంఘం బృందం సభ్యులు ఈతవనాల దగ్ధం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈతవనాలు పూర్తిగా దగ్ధమై బూడిద అయిందని, దీనికి అవుతయిన ఈతవనాలను పరిశీలిస్తున్న సమయంలో, కాలిపోయిన ఈత వనాలను చూసి తల్లడిల్లిపోయారు. గీత కార్మికులకు తల్లి లాంటి దగ్ధమైన ఈత చెట్లను చూసి చూసి చలించి పోయి కంట తడి పెట్టుకున్నారు. గీతా కార్మిక కుటుంబాలకు జీవనోపాధి కల్పించే, ప్రజలకు ఆయుర్వేద శక్తిని ఇచ్చేటటువంటి ఈత వనాలను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయడం జరిగిందని వారన్నారు. ఇది మానవ చర్యని, ఎందుకంటే చెట్టు చెట్టుకు పోయే దారికి ఇరువైపులా పూర్తిగా తగలబడిపోయాయని, కానీ దారిలో ఎలాంటి మసి కూడా లేదని, ఉద్దేశపూర్వకంగానే తగలబెట్టినట్లుగా అర్థమవుతుందని జిల్లా గీత కార్మిక సంఘం బృందం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజున ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, అగ్నిమాపక అధికారులు సిబ్బంది ఈతవనాలు దగ్ధమైన సంఘటన స్థలానికి విచ్చేసి పంచనామా నిర్వహించి వెళ్ళారని, అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కాగా తగలబడిన, తగలబడిపోయిన స్థానంలో మళ్లీ ఈత చెట్లను, తాటి చెట్లను, ఖర్జూర చెట్లను పెంచాలని, అందుకు తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని, ప్రభుత్వం అన్ని ఖర్చులు స్వయంగా భరించి, గీతా వృత్తిని కాపాడాలని, రక్త పోయిన గీత కార్మికులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు, బృందం సభ్యులు కోరారు. అంతేకాకుండా సంబంధిత అన్ని శాఖల అధికారులు దర్యాప్తు వేవంతం చేసి ఈత వనాలను దగ్ధం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలను చేస్తుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు కోయాడ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ, దీన్ని ఇలాగే వదిలేస్తే, ఇప్పటికే జిల్లాలో ఈతవనాల్ని, తాటి వనాలను దగ్ధం చేసిన సమస్యలు ఎన్నో మన ముందు ఉన్నాయని, ఇక ముందు ఇలా జరగకుండా, ఎక్సైజ్ శాఖ అధికారులు తీవ్రంగా భావించి వెంటనే దోస్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు ఏప్రిల్ 09( నినాదం)**
రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి, కూసుమంచి మండలాలలో శుక్రవారం పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కూసుమంచి మండలం లో వెంకటాపురం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం,చేగొమ్మ లో సొసైటీ గోదాం ప్రారంభం, కూసుమంచి క్యాంపు కార్యాలయం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించనున్నట్లు తెలిపారు.నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో గురుకుల పాఠశాల భవనం మరమ్మతుల కు శంఖుస్థాపన చేస్తారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను అదే విధంగా ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని నాచేపల్లి, భైరవునిపల్లి, గువ్వలగూడెం, అప్పలనరసింహాపురం, కట్టుకాచారాం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కావునా, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పర్యటన ను విజయవంతం చేయాలని కోరారు.

## బిజ్వారం గ్రామంలో చలివేంద్రం ప్రారంభం



**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 9 (నినాదం)**
జోగులాంబ గద్వా ల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ వై శైలజ శ్రీనివాసరెడ్డి ఉప్పర్ కిష్టన్న చలివేంద్రాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా అట్టి చలివేంద్రాన్ని మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరితో కలసి, గ్రామ సర్పంచ్ వై. శైలజ శ్రీనివాసరేడ్డి, గ్రామ పెద్దలు మీసాల రాజారెడ్డి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే. శ్రీహరి మాట్లాడుతూ... ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు. ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, బసిరెడ్డి, ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రన్న, గ్రామ నాయకులు శుద్ధ వెంకటేశ్వర రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, కొంకల గోకారన్న, సుభాన్ తెలుగు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ తిమ్మన్న, ఎల్లప్పనాయుడు, బోయ గోవిందు, భద్రయ్య, వడ్డే గోపాల్, గోపాలకృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.యు.ఐ నాయకత్వ
# లక్షణాలను పెంపొందిస్తుంది

### ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వరద బట్టు వేణురాజ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 9(నినాదం) :**
ఎన్.ఎస్.యు.ఐ ప్రతి ఒక్క విద్యార్థికి విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం, సమస్యలపై పోరాడే తత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించి వారిని గొప్ప పౌరులుగా తీర్చి దిద్దుతుందని వరద బట్టు వేణురాజ్ అన్నారు. గురువారం ఎన్.ఎస్.యు.ఐ 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాలలో ఎన్.ఎస్.యు.ఐ జెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛ, నాణ్యమైన విలువల ఆధారంగా బాధ్యతాయుతమైన పౌరులు, నాయకులను రూపొందించేందుకు విద్యార్థి సమాజానికి సాధికారత కల్పించాలనే లక్ష్యంతో, కేరళ విద్యార్థి సంఘం, పశ్చిమ బెంగాల్ ఛాత్ర పరిషత్‌లను విలీనం చేస్తూ 1971లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎన్.ఎస్.యు.ఐ ని ఏర్పాటు చేశారని, నేడు ఎన్.ఎస్.యు.ఐ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఉందని ఆయనన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలపై పోరాటం చేసి వైస్ ఛాన్స్లర్ ను అరెస్ట్ చేయించామని, అలాగే బాసర ట్రిబుల్ ఐటీ లో విద్యార్థులు సమస్యల పైన ఉద్యమిస్తుంటే అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వెంటబెట్టుకొని బాసర ట్రిబుల్ ఐటీ కి తీసుకెళ్లామని, అలాగే జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ఏ ఒక్క విద్యార్థి కి సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యాశాఖ అధికారులతో, ప్రైవేట్ విద్యా సంస్థల లో విద్యార్థులు ఎదుర్కొనే అధిక ఫీజులు, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఎన్.ఎస్.యు.ఐ నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులతో, ఎమ్మెల్యేలతో మంచి సత్సంబంధాలు ఉండడమే కాక విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉంటుందని, విద్యార్థులు విద్యారంగానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఎన్.ఎస్.యు.ఐ నాయకులను సంప్రదించాలని తెలిపారు. తాము ప్రభుత్వంలోని పెద్దలతో గాని సంబంధిత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని అలాగే ఎన్.ఎస్.యు.ఐ బలోపేతం కోసం ప్రతి ఒక్క విద్యార్థి ఎన్.ఎస్.యు.ఐ లో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు సాయి కిరణ్ రెడ్డి, శివ, హరీష్, కౌశిక్, శివ, గణేష్ రెడ్డి, కనక రాజ్, మనీష్, దినేష్, గిరిరాజ్ ప్రభుత్వం కళాశాల విద్యార్థులు వికాస్, రాహుల్, చిన్నయ్య, అభిలాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదాల నివారణ- ట్రాఫిక్ నియమాలపై
# పోలీస్ అధికారుల అవగాహన



**ఆర్మూర్, ఏప్రిల్ 9 (నినాదం):**
ఆర్మూర్ డివిజన్ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణపై– ట్రాఫిక్ నిబంధనలపై ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల ఆయా గ్రామాల సర్పంచులకు, ఆర్మూర్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్ఐలకు, ఆయా గ్రామాల ప్రజలకు గురువారం రోజున రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు సమావేశం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న వారికి రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమ నిబంధనలపై కమ్మర్పల్లి మండల ఎస్సై,జి. అనిల్ ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి దానిని స్వయంగా వాయిస్ ఓవర్ ద్వారా అవగాహన కల్పించారు. ఇట్టి వీడియో ప్రదర్శనలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాలకు కారణాలు, నివారణ చర్యలపై క్షుణంగా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై ప్రజలకు, యువకులకు, తల్లిదండ్రులకు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంలో ఆయా గ్రామాల సర్పంచులు కీలక పాత్ర పోషించాలని వారు కోరారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రజలకు, వాహనదారులకు, యువకులకు, ఆటో, టాక్సీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకరమైన అలవాట్లను నియంత్రించేందుకు గ్రామస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో, ప్రతి కాలనీలో రోడ్డు భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచులకు విన్నవించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రోడ్డు ప్రమాదాల నివారణలో తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ పోలీస్ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు, పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు

### బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు

### కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి... చైల్డ్ రైట్స్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశం







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల09(నినాదం)**
ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రతపై సమీక్ష సమావేశం గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్‌కు తెలియజేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు కీలకమని పేర్కొంటూ పోషకాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్‌లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరమని తెలిపారు . జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాల సదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో బాలికలు ముందంజలో ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 23 తరువాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహాలు తదితర కేసుల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ మెంబర్లు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
10 ఏప్రిల్
2026


# నార్ల సురేష్ సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం) :** ప్రజల సేవలు చేయడం ఎంతో ముఖ్యమని అందులో నార్ల సురేష్ సేవ చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్‌లోని ఇందిరానగర్ లేబర్ అడ్డ వద్ద బిఆర్ఎస్ నాయకులు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన కార్మికులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిస్వయంగా లేబర్ కార్డులను అందజేశారు.అనంతరం కానాజీగూడా ప్రాంతంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే గారు పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక



సదుపాయాలు అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.తదుపరి మచ్చ బొల్లారం మార్కెట్‌లోని సూర్య టెంట్ హౌస్ వద్ద డాక్టర్ నార్ల సురేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన లేబర్ కార్డులు, ఈ-శ్రమ్ కార్డులు మరియు ఆభా కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 'లివేంద్రాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లీ పరమేష్, లక్ష్మణ్, పవన్, రేవంత్, ప్రశాంత్ రెడ్డి, అధిక్ బాషా, మహేష్, భాస్కర్ గౌడ్, శరణగిరి నర్సింగరావు, సురేష్ సంపత్, నర్సింగ్ రావు, సుదర్శన్, అశోక్, శ్రీనివాస్, ముత్యాలు, రవి, విజయ్, రాజు, హరి, గోపాల్ నాయక్, సురేష్ రెడ్డి, శ్రీలత, అమృత, సరిత, రాధ, రేణుక, మంగమ్మ, శారద, సులోచనతో పాటు అనేక మంది కార్మికులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో రెండు చోట్ల అగ్ని ప్రమాదం

**జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సాల్వెంట్స్ గోదాం దగ్ధం**

**దుండిగల్ డెకరేషన్ గోదాంలో అగ్నిప్రమాదం**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సుభాష్ నగర్ డివిజన్ గంపల బస్తీ పరిధిలోని అక్రమ స్క్రాప్, కెమికల్ గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గోదాంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వ్యర్థాలు, కెమికల్ డ్రమ్ములకు మంటలు అంటుకోవడంతో క్షణాల్లోనే మంటలు వ్యాపించి, పరిసర ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగతో కమ్ముకుంది. దూరం నుంచే పొగ కనిపించడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న కుత్బుల్లాపూర్ ఏసిపి బాలగంగారెడ్డి అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బంది, హైడ్రోస్ సిబ్బందికి సమాచారం అందించి అప్రమత్తం చేశారు. అజ్ఞాపక యంత్రాలు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక శాఖ సీఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదంతో గోదాంలో నిలువ ఉంచిన సాల్వెంట్ తో కూడిన డ్రమ్ములు మంటలు అంటుకొని రోడ్డుపై ఎగిరిపడ్డాయి. ఈ ప్రమాదంలో గోదాంలో నిల్వ ఉన్న సామగ్రి పూర్తిగా దగ్ధమై భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది తప్ప ఎటువంటి ప్రాణం నష్టం జరగకపోవడంతో అధికారులుప్పించుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





**అగ్ని ప్రమాదంలో దద్దమైన డెకరేషన్ గోదాం.**


**దుండిగల్ లోని మరో ఘటనలో**

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్ పల్లి ఉదయెగిరి కాలనీలో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. డెకరేషన్ సామగ్రి నిల్వ ఉంచిన గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఆ గోదాంలో ఉన్న సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో గోదాం పక్కనే పార్క్ చేసిన ఒక కారు కూడా పూర్తిగా కాలిపోయింది. ఘటనతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం.

# నేడే కేఎస్ పీపీ నాలుగో స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న**

**నీతి ఆయోగ్ పూర్వ సీఈఓ అమితాబ్ కాంత్**



**పటాన్చెరు, ఏప్రిల్ 09(నినాదం) :**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) 2026 బ్యాచ్ విద్యార్థుల కోసం నాలుగో పట్టభద్రుల దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనున్న ఈకార్యక్రమంలో 35 మంది పట్టభద్రులు ప్రజా విధానం పరిపాలనా రంగంలోకి అడుగు పెడు తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ మాజీముఖ్యకార్యనిర్వహణాధికారిభారతదేశపు జీ-20 షెర్పా అయిన అమితాబ్ కాంత్ విచ్చేస్తున్నారు. విశిష్ట సంస్కర్త, మేధో నాయకుడైన ఆయన, భారతదేశపు జీ-20 అధ్యక్షత సమయంలో కీలక పాత్ర పోషించి చారిత్రాత్మకమైన న్యూఢిల్లీ నాయకుల ప్రకటనకు తోడ్పడ్డారు. ప్రజా సేవలో విశిష్టమైన వృత్తి జీవితం గడిపిన అమితాబ్ కాంత్, స్టార్ట్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వ్యాపార సౌలభ్య సంస్కరణల వంటి పరివర్తనాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహించి, భారతదేశ ఆర్థిక, పాలనా స్వరూపాన్ని గణనీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులైన విద్యార్థుల బృందం యొక్క విజయాలను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమ్మిళిత వృద్ధికి, దేశ నిర్మాణానికి అంకితమైన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో కేఎస్ పీపీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించనున్నారు.

# కార్గే వ్యాఖ్యలపై తీవ్ర ఖండన

**కార్గే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి మాధవ్**



**అల్వాల్, ఏప్రిల్9 (నినాదం) :** మల్లికార్జున కార్గే ఇటీవల బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ పైచేసిన వ్యాఖ్యల ను స్థానిక బిజెపి నేతలు తీవ్రంగా ఖండించారు. గురువారం వారు మీడియాతో మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు బాధ్యత రహితంతో కూడుకున్నవిగా మరియు దేశ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరంకుశ మాధవ్ పేర్కొన్నారు. దేశ అభివృద్ధి.సామాజిక సేవ మరియు జాతీయ ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్న సమస్యలను ఈ విధంగా విమర్శించడం తగదని అన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ దాదాపు శతాబ్ద కాలంగా సామాజిక సేవలో కీలక పాత్ర పోషిస్తూ. పకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుందని గుర్తు చేశారు. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం సర్కులర్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం. అహింస. పరస్పర గౌరవం వంటి విలువలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ప్రతి పౌరుడు సమాన హక్కులు కల్పించాలని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. కార్గే తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యత యుతమైన రాజకీయ సంభాషణ కొనసాగించాలని సూచించారు

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు దుర్మార్గం



**సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి**

**కేంద్ర పార్టీ కమిటీ కార్యదర్శి షేక్షావలి**

**జవహర్ నగర్, ఏప్రిల్ 9(నినాదం):** లెబనాన్ హెజ్బోల్లాపై ఇజ్రాయెల్ వైమానిక బాంబు దాడులు చేయడం దుర్మార్గమని సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి కేంద్ర పార్టీ కమిటీ కార్యదర్శి షేక్షావలి గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భారతదేశ ప్రధాని తనవ్యక్తిగత మిత్రుడిగా ప్రకటించుకున్న ఇజ్రాయెల్ దాడులను కట్టడి చేయాలని డిమాం డ్చేశారు. సీజ్ ఫైర్ లో భాగంగా ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం నుంచి భారతప్రజలను పరిరక్షించాలని కోరారు. ఇరాన్ పెట్టిన షరతులకు లోబడి అమెరికా చేసు కున్న ఒప్పందాలను స్వాగతించిన ఇజ్రాయెల్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం ఐక్యరాజ్యసమితి అధికారిక పత్రాన్ని, జెనివా నియమాలను కాలరాయడమేనని మండిపడ్డారు. పశ్చిమ దేశాలలో జరుగుతున్న యుద్ధాలతో భారత ప్రజలకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని గుర్తు చేశారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు..

**పాలేరు ఏప్రిల్ 09( నినాదం) :** నేలకొండపల్లి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు బోదుల బండ,రాజరాంపేట ముజ్జు గూడెం పైనంపల్లి లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కట్టికూల నాగార్జున అమర గాని ఎల్లయ్య సొసైటీ మాజీ చైర్మన్ అనంతు కాశయ్య రైతులు నాయకులు పాల్గొన్నారు. ఏవో రాధ సొసైటీ పర్సనల్ ఇన్చార్జులు రాజశేఖర్ రవి సి ఓ లు వెంకటరత్నం రామ్ కోటయ్య జగదీష్ నాగేశ్వరావు నాయకులు వేగినాటి లక్ష్మీ నరసయ్య నల్లని మల్లికార్జున బాలాజీ తదితర నాయకులు రైతులు హాజరైనారు.



# అల్వాల్ పిహెచ్‌సిలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం) :** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారంలో భాగంగా హెచ్ ఐ వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓల్డ్ అల్వాల్ నుండి ఇందిరాగాంధీ స్టాచ్యూ వరకు వాక్ దన్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి డి ఎం హెచ్ ఓ ఉమా గౌరి అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు హాజరై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఏప్రిల్ 6 నుండి 11 వరకు హెల్త్ కు సంబంధించి అవగాహన కార్యక్రమాలు కలవు. అందులో భాగంగా ర్యాలీ ద్వారా హెచ్ హెచ్ ఐ వి పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో



డాక్టర్ శ్రీకాంత్, శైలజ, అనక్ కాంగ్రెస్ అల్వాల్ సర్కిల్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, నారాయణ, ఆదినారాయణ, నాగన్న, లు వైద్య సిబ్బంది. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొని భారీ ర్యాలీని నిర్వహించిరి

## జీడిమెట్ల సర్కిల్లోని రహదారి అక్రమ ఆక్రమణలపై అధికారుల చర్యలు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని ప్రసూన నగర్, నందిని మెడికల్ షాప్, శ్రీనివాస్ నగర్, కాకతీయ నగర్, దుర్గా ఎస్టేట్ 3 టెంపల్ , వేంకటేశ్వర టెంపల్ దండమూడి ఎంక్లేవే లో ఉన్న రహదారిపై అక్రమ ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు తొలగించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడ'తాయని ఉప కమిషనర్ డి శంకర్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఏసీపీ జీషన్, టీపీఎస్ మచేందర్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు లేబర్ కార్డుతో ఎంతో ఉపయోగము

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, ఏప్రిల్ 9 (నినాదం) :** పేద మధ్య తరగతి ప్రజలకు లేబర్ కార్డు ఎంత ఉపయోగమని ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్‌లోని ఇందిరానగర్ లేబర్ అడ్డ వద్ద బిఆర్ఎస్ నాయకులు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన కార్మికులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా లేబర్ కార్డులను అందజేశారు.అనంతరం కానాజీగూడా ప్రాంతంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లీ పరమేష్, లక్ష్మణ్, పవన్, రేవంత్, ప్రశాంత్ రెడ్డి, అధిక్ బాషా, మహేష్, భాస్కర్ గౌడ్, శరణగిరి నర్సింగరావు,



సురేష్ సంపత్, నర్సింగ్ రావు, సుదర్శన్, అశోక్, శ్రీనివాస్, ముత్యాలు, రవి, విజయ్, రాజు, హరి, గోపాల్ నాయక్, సురేష్ రెడ్డి, శ్రీలత, అమృత, సరిత, రాధ, రేణుక, మంగమ్మ, శారద, సులోచనతో పాటు అనేక మంది కార్మికులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొత్వాల్‌గూడలో అక్రమ కాంక్రీట్ మిషన్లను అరికట్టాలి: సీపీఐ డిమాండ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్9 (నినాదం):** శంషాబాద్ మండలం, కొత్వాల్‌గూడ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అక్రమ కాంక్రీట్ మిషన్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం శంషాబాద్ తాసిల్దార్ రవీందర్ దత్తకు పార్టీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్న కాంక్రీట్ మిషన్లను వెంటనే నిలిపివేయాలి. యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్న ఇలాంటి అక్రమ కట్టడాలను అరికట్టలని, నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ భారీ స్థాయిలో కాంక్రీట్ మిషన్లను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే, ఆ మిషన్లను పూర్తిగా తొలగించే వరకు పార్టీ పరంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. "ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి సాగుతున్న అక్రమ వ్యాపారాలపై రెవెన్యూ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించకూడదు. వెంటనే చర్యలు తీసుకోకుంటే ప్రజా ఆందోళనలు తప్పు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరాగిరి పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజులరామారం సర్కిల్‌లో రహదారి ఆక్రమణలపై అధికారుల చర్యలు

**ఆక్రమణలు తొలగించి మార్బుల్ షాప్ యజమానికి 25 వేల జరిమానా**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్ నగర్ నుండి సూరారం వరకు ఉన్న రహదారిపై అక్రమ ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది సహాయంతో తొలగించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ హెచ్చరించారు. సూరారం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న గ్రానైట్, మార్బుల్ షాప్ యజమాని ఫుట్‌పాత్ ఆక్రమణ చేసినందుకు రూ. 25,000 జరిమానా విధించి, ఆ జరిమానాను వసూలు





చేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఏసీపీ సుమిత్ర, టీపీఎస్ మచేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం

**'ఇంటింటికి సిపిఐ" కార్యక్రమం**

**రాజేంద్రనగర్, ఏప్రిల్9 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని మైలార్‌దేవ్‌పల్లి, లక్ష్మీగూడ, ఉడంగడ్డ ప్రాంతాలలో "ఇంటింటికి సిపిఐ" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింహారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 270 కుటుంబాలను, వ్యాపారస్తులను నాయకులు నేరుగా కలిశారు. పార్టీ పోరాటాలకు మద్దతుగా ?8,310 విరాళాలను సేకరించారు. దేశంలో పెరుగుతున్న నిత్యావసర



ధరలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు విద్య, ఆరోగ్య రంగాల్లో నెలకొన్న సంక్షోభంపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు కాకపోవడం, పెరుగుతున్న కాంట్రాక్ట్ వ్యవస్థ, కార్మిక హక్కుల ఉల్లంఘనపై సిపిఐ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఆకాశాన్ని అంటుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. "ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే సిపిఐ ధ్యేయం. ఏప్రిల్ 1 నుండి 10 వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఉద్యమిస్తాం." ?ఈ కార్యక్రమంలో జె. ఆనంద్ గౌడ్ (సిపిఐ కౌన్సిల్ సభ్యులు) జె. విజయ్ ఆనంద్ గౌడ్, జి సత్యం, జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు మునీశ్వరి మండల ఉపాధ్యక్షులు కుక్కునూరు వాణి, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా అధ్యక్షులు ఎండి సలీం,సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు జె సదనందు గౌడ్, సా బీర్, మౌనిక, జ్యోతి, ఊర్మిళ, బుజ్జి, కృష్ణ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.